భాషోపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడిగా బషీర్

కందుకూరు, జనవరి 9 : భాషోపాధ్యాయ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని నేదునూరు ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో పని చేస్తున్న డాక్టర్ ఎండీ బషీర్ ఎన్నికయ్యారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చక్రవర్తులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గౌరీశంకర్, న్యాయ ధికారి జగదీశ్ ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌లో ఎన్నికలు నిర్వహించగా జిల్లా అధ్యక్షుడిగా బషీర్‌ను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా బండ అనిల్‌కుమార్, కోశాధికారిగా బాలస్వామి,మహిళా కార్యదర్శిగా కళావతి, కవితారెడ్డి, రాజేశ్వరి, అశ్విని లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బషీర్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తన వంతుగా పోరాడతనన్నారు, తనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలను అప్పగించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలికి డాక్టరేట్

నేదునూరు మాడల్ స్కూల్‌లో ఉపాధ్యాయురాలు జ్యోతిని సన్మానిస్తున్న సహ ఉపాధ్యాయులు

కందుకూరు, జనవరి 9 : మండల పరిధిలోని నేదునూరు ప్రభుత్వ మాడల్ స్కూల్‌లో ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న ధరావత్‌జ్యోతికి డాక్టరేట్ లభించింది. ఓరియేంటల్ డిపార్ట్‌మెంట్, డీన్ తెలుగు సరస్వతి పరిషత్ ప్రాశ్చ కళాశాల ప్రిన్సిపాల్ డాకర్ అజ్మీరా సల్మానాయ్ పర్యవేక్షణలో చేసిన పరిశోధనకుగాను డాక్టరేట్ లభించింది. గురువారం నేదునూరు మాడల్ స్కూల్‌లో సహ ఉపాధ్యాయులు ఆమెను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసాచారి, పరమేశ్వర్, కుముదిని. గురురాజారెడ్డి, పుష్పలత,కొండలరావు, మార్తగ్రేస్, విద్యార్థులు పాల్గొన్నారు.

వరద కాల్వలోకి మురుగునీరు మళ్లిస్తున్నారని

సెంట్రల్ బ్యాంకు కాలనీవాసుల ఆందోళన

- జలమండలి అధికారుల తీరుపై ఆగ్రహం, వాగ్వాదం



జలమండలి విజిలెన్స్ అధికారులతో వాగ్వాదం చేస్తున్న సెంట్రల్‌బ్యాంకు కాలనీవాసులు

మన్సూరాబాద్, జనవరి 9: వరదనీటి ట్రంకులైన్‌లోకి మురుగునీటిని మళ్లించేందుకు జలమండలి అధికారులు ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తూ గురువారం మన్సూరాబాద్ డివిజన్ పరిధి సెంట్రల్ బ్యాంకు కాలనీ వాసులు ఆందోళనకు దిగారు. ఎల్‌పీటీ మార్కెట్ వెనుక ఉన్న బహుళ అంతస్తుల సముదాయల సివరేజ్ వాటర్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ వరదనీటి కాలువలో కలవనివ్వమని అధికారులతో వాగ్వివాదానికి దిగారు. గతంలోనూ వరదనీటి కాలువలోకి సదరు బహుళ అంతస్తుల నుంచి వచ్చే సివరేజ్‌ను వాటర్‌ను కలిపేందుకు అధికారులు ప్రయత్నించగా స్థానికులు అడ్డుకోవడం తెలిసిందే.

వరదనీటి కాలువలోకి సివరేజ్‌ను కలపడంలేదని.. బహుళ అంతస్తుల సముదాయాల్లో ఏర్పాటు చేసిన ఎస్‌టీపీల్లో శుద్ధి అయిన వాటర్‌ను సెంట్రల్‌బ్యాంకు కాలనీలోని వరదనీటి కాలువలోకి మళ్లిస్తున్నామని అధికారులు పేర్కొంటున్నారు. విజిలెన్స్ సీఈఓ జ్ఞానేశ్వర్‌రెడ్డి, జలమండలి జీఎం శ్రీనివాస్‌రెడ్డి, విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ సురేశ్ ఇచ్చిన వివరణపై కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సదరు బహుళ అంతస్తుల్లో పూర్తిస్థాయిలో ఎస్‌టీపీలు ఇప్పటికీ ఏర్పాటు కాలేదని కాలనీవాసులు ఆరోపించారు.

వరదనీటి కాలువలోకి ఎల్‌పీటీ మార్కెట్ వెనుక ఉన్న బహుళ అంతస్తుల సివరేజ్‌ను కలపొద్దని స్టే ఉందని కాలనీ పక్షాన హైకోర్టులో కేసు వేసిన న్యాయవాది ప్రభాకర్‌శర్మ జలమండలి అధికారులకు తెలిపారు. ఆ వివరాలను శుక్రవారం అందజేస్తామని తెలుపడంతో జలమండలి అధికారులు పనులను నిలిపివేశారు. కాగా జల మండలి అధికారుల వ్యవహరిస్తున్న తీరు పట్ల కాలనీ అధ్యక్షుడు జక్కిడి తిరుమల్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి రాకేష్‌సింగ్, ఉపాధ్యాక్షులు విద్యాసాగర్, భైరవ్ రెడ్డి, కార్యవర్గసభ్యుడు గోవర్ధన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

ముగ్గురు విద్యార్థులు అదృశ్యం

నీనీ కెమెరాల్లో నమోదైన విద్యార్థుల చిత్రం

హయత్‌నగర్, జనవరి 9 : ముగ్గురు విద్యార్థులు అదృశ్యమైన సంఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హయత్‌నగర్ పరిధిలోని కాస్‌బాగ్ హయత్‌నగర్‌కు చెందిన బద్దెపూరి చరిత్(12) కుంట్లూరు ప్రభుత్వ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడు. అదేవిధంగా బంజారాకాలనీకి చెందిన అప్ప చరణ్ (13), శాంతినగర్‌కు చెందిన కార్తిక్(13) ఇద్దరూ హయత్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నారు. ముగ్గురూ బుధవారం స్కూల్‌కు వెళ్తున్నామని ఇళ్లల్లో చెప్పి సాయంత్రానికి తిరిగి రాలేదు. దీంతో ఆందోళనకు గురైన వారి తల్లిదండ్రులు తమ పిల్లల కోసం స్కూల్స్ పరిసరాల్లో వెతికినప్పటికీ ఆచూకీ దొరకలేదు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి విద్యార్థుల కోసం గాలింపు చేపట్టారు.

రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

దిల్‌సుఖ్‌నగర్ రాజీవ్ చౌక్‌వద్ద ప్రజలకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఏసీపీ చంద్రకుమార్, ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్

మలక్‌పేట, జనవరి 9: రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని ట్రాఫిక్ ఏసీపీ చంద్రకుమార్ అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా గురువారం దిల్‌సుఖ్‌నగర్ రాజీవ్ చౌక్‌వద్ద ప్రజలకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలను ప్రజలు తెలుసుకోవాలన్నారు. సెల్‌ఫోన్ డ్రైవింగ్, రాంగ్ రూట్లో వెళ్లడం, సిగ్నల్ జంపింగ్, మైనర్ డ్రైవింగ్, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం, ర్యాష్ డ్రైవింగ్, హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలను నడపటం వంటివి ట్రాఫిక్ నియమాల ఉల్లంఘన కిందకే వస్తాయన్నారు. ట్రాఫిక్ నియమాల ఉల్లంఘన రవాణా చట్టం ప్రకారం నేరమని, శిక్షార్హులని పేర్కొన్నారు. డ్రైవర్ల అప్రమత్తతో ప్రమాదాలను నివారించవచ్చున్నారు. ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనతో కలిగే ప్రమాదాలు, నష్టాలను ఆయన స్థానికులకు వివరించారు. కార్యక్రమంలో మలక్‌పేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్, ఎస్‌ఐ రాము, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తులు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 9: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ పరీక్ష జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు ఏడు, ఎనిమిది, తొమ్మిది, పదో సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. జవాబు పత్రాల నకలు పొందేందుకు ఒక్కో పేపర్‌కు రూ.1,000 చొప్పున చెల్లించి ఈనెల 24వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఫలితాలపై చాలెంజ్ వాల్యుయేషన్‌కు ఒక్కో పేపర్‌కు రూ.10,000 చొప్పున చెల్లించి ఈనెల 31వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఇతర వివరాలకు www.osmania.ac.in వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చని సూచించారు.

ఎంఈ, ఎంటెక్ కోర్సుల పరీక్ష తేదీలు ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 9: ఓయూ పరిధిలోని వివిధ ఎంఈ, ఎంటెక్ కోర్సుల పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని విభాగాల ఎంఈ, ఎంటెక్ కోర్సుల రెండో సెమిస్టర్ మెయిన్, బ్యాక్‌లాగ్, మొదటి, మూడో సెమిస్టర్ మేకప్ పరీక్షలను ఈనెల 18 నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను వెబ్‌సైట్ www.osmania.ac.in లో చూసుకోవచ్చని తెలిపారు.

డిగ్రీ కోర్సుల పరీక్షా ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 9: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ డిగ్రీ కోర్సుల పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీబీఏ, బీకామ్, బీఎస్సీ తదితర కోర్సుల మూడు, ఐదో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.in లో అందుబాటులో ఉంచినట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో సమాచారాన్ని తెలుసుకోవాలని సూచించారు.

ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించండి

కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆశా కార్యకర్తలు

కందుకూరు, జనవరి 9: ఆశా కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా శుక్రవారం మంత్రులు, ఎమ్మెల్యేల ఇళ్లను ముట్టడించనున్నట్లు వివరించారు. ఈ మేరకు గురువారం ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం బాల్‌రాజ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆశలతో ఎన్నో ఏళ్లుగా వెట్టి చాకిరీ చేయించుకుంటూ, వారిని నిర్లక్ష్యం చేస్తున్నదని అన్నారు. ఉద్యోగ భద్రత లేదని, ఫిక్స్‌డ్ వేతనం ఖరారు చేయడం లేదన్నారు. సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. న్యాయం జరిగే వరకు పోరాడతామని హెచ్చరించారు, నెలకు రూ. 18వేల వెతనం అందించి రూ, 20లక్షల బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహేశ్వరం మండల కన్వీనర్ శేఖర్, ఆశా కార్యకర్తలు ముంతాజ్, అప్రాచ్,శ్రీలత,జయసుద, ప్రేమలత, అనిత, సురేఖ, సంధ్య, గీత పాల్గొన్నారు.

రైతుల పండుగ.. సంక్రాంతి

మేడ్చల్,జనవరి 9: సంక్రాంతి రైతుల పండుగ అని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి కళాశాల చైర్మన్ జక్కుల నర్సింహారెడ్డి అన్నారు. కళాశాలలో గురువారం సంక్రాంతి సంబురాలను ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి సంబురాల్లో భాగంగా కళాశాలను పాడి పంటలు, బోగి మంటలు, గాలి పటాలు, గంగిరెద్దుల విన్యాసాలు, రంగు రంగుల రంగవళ్లులతో పల్లె వాతావరణం సృష్టించారు.

కార్యక్రమంలో నర్సింహారెడి కళాశాల కార్యదర్శి త్రిశూల్‌రెడ్డి, కోశాధికారి త్రిలోక్ రెడ్డి, డైరెక్టర్ మోహన్, కళాశాల ప్రిన్సిపాల్ లోకనాథం, ఎస్ఏసీ కన్వీనర్ పురుషోత్తమ్ ప్రసాద్, హెచ్‌ఓడీలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత

నాదర్‌గుల్‌లో అక్రమ నిర్మాణాలను జేసీబీతో కూల్చివేయిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు

బడంగ్‌పేట, జనవరి 9 : అక్రమ నిర్మాణాలపై అధికారులు కన్నెర్ర జేశారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌లో చేపట్టిన అక్రమ నిర్మాణాలను కమిషనర్ సరస్వతి ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ అధికారి లాలప్ప గురువారం జేసీబీ సహాయంతో కూల్చివేయించారు. నాదర్‌గుల్ సర్వే నెంబర్ 180/ఏలో 1100 చదరపు గజాల స్థలంలో అక్రమ నిర్మాణం చేపట్టారని ఫిర్యాదులు రావడంతో షెడ్డును కూల్చివేసినట్లు కమిషనర్ పేర్కొన్నారు. అనుమతి లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా మున్సిపాలిటీ 2019 చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని, ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టినా చర్యలు తప్పవన్నారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌లో అనుమతి లేకుండా బహుళ అంతస్తులు నిర్మిస్తుంటే వాటిని వదిలేసి అధికారులు ఒక షెడ్డును మాత్రం కూల్చివేయడం ఎంత వరకు సమంజసమని పలు వురు వాపోతున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ముందే బహుళ అంతస్తుల నిర్మాణాలు అక్రమంగా కడుతుంటే అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో చెప్పాలని బాధి తులు పేర్కొంటున్నారు. అధికారుల తీరుపై మండి పడుతున్నారు.

విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

సదస్సులో మాట్లాడుతున్న హయత్‌నగర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేశ్‌బాబు

హయత్‌నగర్, జనవరి 9 : డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థులు చదువుతోపాటు కమ్యూనికేషన్, టెక్నికల్ స్కిల్స్‌ను పెంపొందించుకోవాలని హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సురేశ్‌బాబు తెలిపారు. గురువారం హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ చివరి సంవత్సరం విద్యార్థులకు 'ఎంప్లాయబిలిటీ స్కిల్స్ అవేర్‌నెస్ ఆంగ్ల విభాగం, తెలంగాణ నాలెడ్జ్ స్కిల్ సెంటర్, కెరీర్ గైడెన్స్ ఎల్, ఎన్టీఓ సంస్థ సంయుక్తంగా అవగాహన సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇన్ఫోసిస్ టెక్నాలజీ, కన్సల్టింగ్ సేవల్లో గ్లోబల్ లీడర్‌గా నిర్వర్తిస్తుందని, వారి సాంకేతికత, నైపుణ్యత విద్యార్థులకు చాలా ఉపయోగపడుతుందన్నారు. డాక్టర్ విజయలక్ష్మి, పి.విద్యాసాగర్, మేనేజర్ సందీప్‌కుమార్, నవీన్‌రెడ్డి, డాక్టర్ దుర్గాప్రసాద్, తెలుగు విభాగం డాక్టర్ వెంకటలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా పాణినీయ మహావిద్యాలయ వార్షికోత్సవం



ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

మన్సూరాబాద్, జనవరి 9: రోజురోజుకూ పెరుగుతున్న పోటీ ప్రపంచంలో నెగ్గుకు రావాలంటే విద్యార్థులు చదువుతోపాటు ఇతర రంగాల్లోనూ రాణించాలని జీహెచ్ఎంసీ సరూర్‌నగర్ సర్కిల్ ఉపకమీషనర్ సుజాత తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధి ఎంఈ రెడ్డి గార్డెన్‌లో గురువారం నిర్వహించిన పాణినీయ మహావిద్యాలయ పాఠశాల వార్షికోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ప్రిన్సిపాల్ ఉషారాణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వసుధారాణి,సతీశ్, రవీందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శత చండీయాగాన్ని జయప్రదం చేయాలి

కందుకూరు, జనవరి 9 : శత చండీయాగాన్ని జయప్రదం చేయాలని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి సాధ మల్లారెడ్డి కోరారు. ఈనెల 26,27,28 తేదీల్లో మండలంలోని దాసర్లపల్లి గ్రామంలో శ్రీమాత వేద విజ్ఞాన ప్రచార పరిషత్ చండీ ఉపసకులు రేవల్లె రాజశర్మ ఆధ్వర్యంలో దివంగత జనార్దనశర్మ వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించే యాగం బ్రోచర్‌ను గురువారం కొత్తగూడ దేవాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన రాజశర్మతో కలిసి మాట్లాడుతూ .. హోమంలో పాల్గొనే భక్తులు ముందుగా తమ పేర్లతో పాటు గోత్రాలను నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సొడపు శేఖర్‌గౌడ్, బొక్క సురేందర్‌రెడ్డి, ఎల్లారెడ్డి, వెంకటేశ్వర్లు గుప్తా, దామోదర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కుమ్మరి క్రిష్ణయ్య, వేద పండితులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

సైదాబాద్, జనవరి 9 : పీఆర్టీయూటీఎస్ సైదాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని గురువారం సైదాబాద్ మండల ఉపవిద్యాశాఖ అధికారి తిరునగరి రాధాకృష్ణ ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఐవోఎస్ వరప్రసాద్‌రెడ్డి, పీఆర్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మందడి వెంకట్‌రెడ్డి, మండలాధ్యక్షుడు అంజనేశ్వర్‌రావు, కార్యదర్శి వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయుడు ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ దేవాలయ కమిటీ ఎన్నిక

హయత్‌నగర్, జనవరి 9 : హయత్‌నగర్ డివిజన్‌లోని శ్రీరాఘవేంద్రనగర్ కాలనీ సంక్షేమ సంఘం పోచమ్మ దేవాలయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులు టి.హరినాథబాబు, బి.బుచ్చిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్. నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఎన్నికలో పోచమ్మ దేవాలయ కమిటీ అధ్యక్షుడిగా కె.శేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బెజవాడ నరహరి, కోశాధికారిగా సీహెచ్ సూర్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా కె.శ్రీను, సంయుక్త కార్యదర్శిగా ఎ.దర్శన్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కోట రవీందర్‌రెడ్డి, కాలనీవాసులు కైలాస్‌నాథ్, సీహెచ్ వెంకటేశం గౌడ్, పి.వెంకట్‌రాములు, ఎస్.జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాదిగ రాజకీయ పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్

మలక్‌పేట, జనవరి 9 : మాదిగ రాజకీయ పోరాట సమితి హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొండగడుపుల వెంకటేశ్ మాదిగ నియమితులయ్యారు. ఈ మేరకు వ్యవస్థాపక అధ్యక్షుడు చిట్టుపాక ప్రభాకర్ మాదిగ నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు గలయ్య, సీనియర్ నాయకులు గార సతీశ్‌మాదిగ, రవి మాదిగ, పవన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఈసీనగర్ హౌసింగ్ సొసైటీ నూతన కమిటీ

చర్లపల్లి, జనవరి 9: చర్లపల్లి డివిజన్ ఈసీనగర్ హౌసింగ్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులుగా బూడిద శ్రావణ్‌కుమార్‌గౌడ్, జగ్గారాజు ఎన్నికైనట్లు అన్నికల అధికారి, డిప్యూటీ రిజిస్టార్ ఈశ్వరయ్య పేర్కొన్నారు.

రేపటి నుంచి మల్లన్నస్వామి కల్యాణోత్సవాలు

- మూడు రోజుల పాటు ఉత్సవాలు

కరణ్‌బాగ్‌కాలనీలోని మల్లికార్జునస్వామి ఆలయంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న లక్ష్మారెడ్డి, క్రిష్ణ

సైదాబాద్, జనవరి 9 : పాతబస్తీలో ప్రసిద్ధి చెందిన సైదాబాద్ కరణ్‌బాగ్‌లో కొలువుదీరిన మల్లికార్జునస్వామి దేవాలయం (పుట్టమన్నుతో తయారు చేసిన)లో శనివారం నుంచి మూడు రోజుల పాటు మల్లన్నస్వామి కల్యాణోత్సవాలు జరుగనున్నాయి. ఈ మేరకు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. కొమరవెల్లి, ఐనవోలులో వెలిసిన మల్లన్నస్వామి కరణ్‌బాగ్‌కాలనీలో కూడా వెలిశాడని, తమ కష్టాలను గట్టెక్కిస్తాడని భక్తుల నమ్మకం. మల్లన్న స్వామి కల్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలిరానున్నారు.

ఆలయ ఆవరణలో జరగనున్న ఉత్సవాల ఏర్పాట్లను గురువారం ధర్మకర్తల మండలి మాజీ ప్రతినిధులు మడిగల లక్ష్మారెడ్డి, కొశిక క్రిష్ణ తదితరులు పరిశీలించారు.

కల్యాణ కార్యక్రమాల వివరాలు..

శనివారం ఉదయం 5గంటలకు మేలుకొలుపు, అభిషేకం, భిల్వార్చన, సత్యనారాయణ వ్రతం, గంగతెప్ప, శ్రీమల్లన్నస్వామి ఊరేగింపు, ఆదివారం స్వామివారి మేలుకొలుపు, అభిషేకం, అలంకరణ, ఆర్చనలు, కొట్నుం, శ్రీబలిజ మెడలదేవి, గొల్ల కేతమ్మ సమేత శ్రీ మల్లన్న స్వామివారి కల్యాణోత్సవం అనంతరం అన్నదానం నిర్వహిస్తారు. సాయంత్రం పటం, అగ్ని గుండాలు, గొలుసు తెంపటం, ఒగ్గు పూజారులకు, శివశక్తులకు సన్నానం, సోమవారం రేణుకా ఎల్లమ్మ నల్ల పోచమ్మ, మహంకాళి అమ్మవార్లకు బోనాలు, ఒడిబియ్యం పోయడం, ముత్తయిదువులకు పసుపు, కుంకుమ, కొత్త గాజులు అందజేత కార్యక్రమాలన్నీ ఒగ్గు పూజారి మారయ్య బృందం ఆధ్వర్యంలో కొనసాగుతాయి.

కల్యాణోత్సవానికి ఏర్పాట్లు పూర్తి : ఆలయ ఈవో

దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో మల్లన్నస్వామి కల్యాణ మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ ఈవో వీఎన్‌వీ సత్యనారాయణ తెలిపారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి, చలువ పందిళ్లు, టెంట్లు వేసినట్లు పేర్కొన్నారు.

ఉత్సాహంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

సహారా ఎస్టేట్స్‌కాలనీలో ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేస్తున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, తదితరులు

చైతన్యపురిలో ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేస్తున్న మల్లె కృష్ణమూర్తి

మన్సూరాబాద్, జనవరి 9: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మన్సూరాబాద్ డివిజన్ పరిధి సహారాస్టేట్స్‌కాలనీలో గురువారం సహారా మెయింటెనెన్స్ కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. కాలనీకి చెందిన సుమారు వంద మంది మహిళలు పాల్గొన్నారు. అందమైన రంగులతో వేసిన ముగ్గులు ఆహూతులను ఎంతగానో ఆకర్షించాయి. పోటీల్లో కాలనీకి చెందిన కీర్తిశ్రీ మొదటి, రత్నకుమారి రెండవ, భవానీ మూడవ బహుమతిని గెలుచుకున్నారు. కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి కార్యక్రమానికి హాజరై సహారా మెయింటెనెన్స్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ జానీతో కలిసి విజేతలకు బహుమతులందజేశారు. కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి, కోశాధికారి శేఖరయ్య, సంయుక్త కార్యదర్శులు మంజుల, భీమానాయక్, కాలనీవాసులు వెంకటాద్రి, పార్థసారథి, తులసమ్మ, శీనయ్య, డాక్టర్ వెంకటేశ్వర్లు, నర్సింహాగౌడ్, మేకల వెంకట్‌రెడ్డి, నర్సింహారాజు, ప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యపురిలో...

ఎల్బీనగర్ : ముత్యాల ముగ్గుల పోటీలతో సంక్రాంతి పర్వదినం ప్రారంభమయ్యిందని చైతన్యపురి సంక్షేమ సంఘం అధ్యక్షుడు మల్లె కృష్ణమూర్తి అన్నారు. గురువారం చైతన్యపురిలోని లిటిల్ విల్లే ప్లే స్కూల్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. కృష్ణమూర్తి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రంగవల్లులతో చైతన్యపురి సుందరంగా మారిందన్నారు. విజేతలైన నిహారిక, ప్రవీణ, సాయిప్రియలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విల్లే ప్లే స్కూల్ ప్రిన్సిపాల్ రచన వరాల్, హరిత పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తున్న కార్పొరేటర్లు శాంతి సాయిజెన్ శేఖర్, బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్

ఉప్పల్, జనవరి 9 : ఉప్పల్ మండల పరిధిలోని కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో చేపట్టిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి కార్పొరేటర్లు శాంతి సాయిజెన్ శేఖర్, బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్, ఉప్పల్ తహసీల్దార్ వాణిరెడ్డి హాజరై చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు, అధికారులు, స